శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## శ్రీ రామనాధేశ్వర స్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు



**రాపూరు, మార్చి8ప్రభాతవార్త** జిల్లాలో పూరతనమైన శైవక్షేత్రలలో ఒకటిగా పేరుగాంచిన రాపూరులోని శ్రీ రామనాధేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, పూలాంగి సేవ, కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం 6 గంటలకు స్వామి వారికి పాలు ,పెరుగు ,నెయ్యి, తేనే, పంచదార, పసు పు, కుంకుమ, విభూది, చం దనం, పలు రకాలైన పండ్ల రసాలు, పలు రకాలైన సుగంధ ద్రవ్యాల తో పాటు ప్రత్యేకంగాబిల్వదళాలతో అభిషేకం నిర్వహించారు. అ నంతరం స్వామి వారికి శ్రీ పర్వతి వర్ధనీ అమ్మవారికి ప్రత్యేకంగా పూలాంగి సేవ నిర్వహిం చారు. మద్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. రాత్రి 8 గంటలకు ప్రత్యేకంగా శివ, పార్వతుల కళ్యాణాన్ని ఆలయ ప్రధా నార్చకులు కారంచేటి రామనాధేశ్వర శర్మ పర్యవేక్షణలో వేద మంత్రోచ్చరణల మద్య స్వామి, అమ్మవార్ల కళ్యాణం వైభవంగా నిర్వహించారు. రాత్రి 12 గంటలకు స్వామి వారికిలింగోద్భావ అభిషేకాలను నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకోని పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గోన్నారు.

## టీడీపీతోనే రొట్టెల పండుగకు రాష్ట్ర గుర్తింపు



**నెల్లూరు మార్చి 8, ప్రభాతవార్త-వైద్యం** బారాషాహిద్ దర్గాలో ప్రతిఏటా జరిగే రొట్టెల పండుగకు రాష్ట్ర గుర్తింపును తీసుకొచ్చింది టీడీపీయేనని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ తెలిపాడు. శుక్రవారం నగరంలోని 42, 43 డివిజన్లలో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా డైకస్‌రోడ్డు, మేకల దొడ్డి, పెద్దబజార్, కుమ్మరివీధిల్లో నారాయణ పర్యటించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ డివిజనులోకి పోయినా నాపై చూపిస్తున్న అభిమానాన్ని వెలకట్టలేకపోతున్నానని ఆనందం వ్యక్తంచేశాడు. దర్గాకి 20లక్షలు జనాభా వచ్చేలా అన్ని వసతులు ఏర్పాటు చేశామన్నాడు. దుస్తుల మార్కెట్టుకి అన్నివసతులు కల్పించి వ్యాపారస్తులకు అందుబాటులోకి తెచ్చామని గుర్తుచేశాడు. గర్భిణీల కోసం ఆసుపత్రిని ముస్లింల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నాడు. ఇలా 2014 నుంచి 2019వరకు నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపించామన్నాడు. ఇప్పటివరకు టీడీపీయే ఉంటే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీని కూడా పూర్తిచేసే వారమని ఆయన అన్నాడు. ఫాగింగ్ చేసినా మందులు కొట్టినా దోమలు పోవని, అవి పోవాలంటే అండర్‌గ్రౌండ్ డ్రైనేజీని ఏర్పాటు చేయాలన్నాడు. రూ.550కోట్లతో తెచ్చిన ఈ ప్రాజెక్టు దాదాపు 90శాతం పూర్తి అయిందని, కేవలం పది శాతమే ఎన్నికల కోడ్‌తో ఆగిపోయిందన్నాడు. దానిని పూర్తిచేసి ఉంటే ఇప్పుడు దోమలు ఉండేవి కావన్నాడు. పేదలందరికి మంచినీటిని అందించాలన్న ఉద్ధేశ్యంతో రూ.550కోట్లతో సంగం నుంచి తాగునీరు ప్రాజెక్టుని ఏర్పాటు చేశామని ఆయన చెప్పాడు. నేను ఎమ్మెల్యేగా, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎంపీగా పోటీ చేస్తున్నామని, మా ఇద్దరిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయనకోరాడు. అధికారంలోకి రాగానే పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తిచేస్తానని ఆయన హామీఇచ్చాడు.

## జువ్వలదిన్నెలో ఇరువర్గాలు ఘర్షణ

**బిట్రగుంట, మార్చి 8 ప్రభాతవార్త** బోగోలు మండలం జువ్వలదిన్నె గ్రామంలో శుక్రవారం వివాదస్పద భూమికి సంబంధించి పాతకక్షలు దృష్టిలో వుంచుకుని ఇరువర్గాలు మారణాయుధాలతో దాడులు నిర్వహించుకున్నారు. గాయపడిన వారు కావలి ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. ఈ సంఘటనకు సంబంధించి బాధితుల ఫిర్యాదు మేరకు ఇరువర్గాలపై కేసులు నమోదు చేసినట్లు బిట్రగుంట పోలీసులు తెలిపారు.

## అన్ని రంగాల్లో మహిళలు ప్రధాన పాత్ర పోషించాలి



**నెల్లూరు మార్చి 8, ప్రభాతవార్త-వైద్యం** ప్రస్తుత సమాజంలో అన్ని రంగాల్లో మహిళలు ప్రధాన పాత్ర పోషించాల్సి న అవసరం ఏంతైనా ఉందని రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఆయన సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు ఆకాంక్షించారు. శుక్రవారం మాగుంటలేఅవు ట్‌లోని వారి నివాసంలో, అంతర్జాతీయ మహిళా దినోత్స వం సంద ర్భంగా వారు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఇంట్లో మహిళలకు ప్రాధా న్యం పెరగాలన్నారు. మహిళలు కేవలం ఒక్క విభాగానికే పరిమితం కాకుండా, అంతరిక్షంలోకి రాకెట్లుని పంపే స్థాయికి చేరుకోవడం సాధారణ విషయం కాదన్నారు. మహిళా సాధికారత రావాలంటే సమాజం ఆలోచనా విధానంలో మార్పుతోనే సాధ్యమన్నారు. మార్పు ప్రతి ఇంటి నుంచి రావాలన్నారు.

## కుటుంబసమేతంగా శివాలయంలో ప్రత్యేక పూజలు



ముత్తుకూరు, మార్చి8, ప్రభాతవార్త కృష్ణపట్నం శివాలయంలో వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి కుటుంబసభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివపార్వతులకు పట్టువస్త్రాలను సమర్పించారు. అంతరం ఆయన మాట్లాడుతూ అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రతి ఒక్కరికీ ఆ పరమేశ్వరుడి ఆశీస్సులు ఉండాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## టిడిపి శ్రేణుల సమావేశంలో బీద రవిచంద్ర



**అల్లూరు, మార్చి 8 ప్రభాతవార్త** అల్లూరు మండలంలోని 9 రూరల్ పంచాయతీలలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవిచంద్ర మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో మండలంలోని తెలుగుదేశం పార్టీ శ్రేణులు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు వారివారికి కేటాయించిన పనులను పూర్తి చేస్తూ వైసిపి నాయకులను, కార్యకర్తలను, వాలంటీర్లను సమర్ధవంతంగా ఎదుర్కోవాలన్నారు. జిల్లాలో తెలుగుదేశం పార్టీలోకి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి రావడం పార్టీకి ఎంతో బలం చేకూరిందన్నారు. కావలిలో కావ్య కృష్ణారెడ్డి గెలుపుకు బూత్ స్థాయి కన్వీనర్లు నాయకులను, కార్యకర్తలను సమన్వయంతో పనిచేయాలన్నారు. తెలుగుదేశం, జనసేన పార్టీల ప్రభంజనం కొనసాగుతుందని, వైసిపి నాయకులను తక్కువగా అంచనా వేయవద్దన్నారు. విలేకర్లు అడిగిన ప్రశ్నకు బదులు ఇస్తూ కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డితో ఎప్పుడు విభేదాలు లేవని, వేమిరెడ్డి స్వయంగా విష్ణువర్ధన్‌రెడ్డిని కలవడం జరిగిందన్నారు. పార్టీ అధిష్టానం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి అందరం పనిచేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అల్లూరు మండల టిడిపి నాయకులు బుర్లా కృష్ణారెడ్డి, బీద గిరిధర్, బండి శ్రీనివాసులరెడ్డి, రామిశెట్టి కృష్ణ చైతన్య, నీలపరెడ్డి హరిష్‌కుమార్‌రెడ్డి, అలగర రమణయ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైభవంగా శివ పార్వతుల కళ్యాణం



కోవూరు, మార్చి8ప్రభాతవార్త కోవూరు మండలం ఇనమడుగు పంచాయితీ జమ్మిపాళెం గ్రామంలో వెలసి వున్న శ్రీ మృత్యంజయేశ్వరస్వామి ఆల యంలో 19వ వార్షికోత్స వ వేడుకల సందర్భంగా మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకోని శుక్రవారం శివ పార్వతుల కళ్యాణమహోత్స వాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. రుత్వికులు కళ్యాణ విశిష్టతను భక్తులకు వివరిం చారు. అనంతరం శివ పార్వతుల గ్రామోత్స వ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా చేపట్టారు. ఆలయ ధర్మకర్త ఆచారి, రాజాచారి, మోహనాంబా దంపతులతో పాటు కళ్యాణ కార్యక్రమానికిఉభయకర్తలుగా కె.వెంకటకృష్ణయ్య, భారతి వారి కుటుంబసభ్యులు వ్యవహిరంచారు.

# శివనామస్మరణలతో మారుమోగిన శైవక్షేత్రాలు

నెల్లూరు, మార్చి8 ప్రభాతవార్త-విద్య మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం నగరంలోని శైవక్షేత్రాలు శివనామస్మరణలతో మారుమోగాయి. నగరంలోని పలు శైవక్షేత్రాల్లో ప్రజలు తెల్లవారు జా మనుండే శివయ్య దర్శనం కోసం రావటంతో అన్నీ చోట్ల తీవ్ర రద్దీ ఏర్పడింది. నగరంలోని స్థానిక మూ లాపేట మూలస్థానేశ్వర సామి ఆలయం, ఉస్మాన్‌సా హెబ్‌పేట శివాలయం, తల్పగిరి కాలనీలోని శివాల





యం, డైకస్‌రోడ్డులోని శ్రీ ఉమామహేశ్వరస్వామి వారి ఆలయం, శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆల యం, నవాబుపేట ప్రాచీన శివాలయంల్లో బక్తుల స్వామివారి దర్శనార్థం పోటెత్తారు. స్వామి వార్లకు అర్చకస్వాములు తెల్లవారునుండి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిత్య హారతులు, అభిషేకాలను, రుద్రయాగాలు, చేపట్టారు. ఆయా ఆలయాల్లో



ఇఓలు, ఆలయ పాలకమండలి ఆధ్వర్యంలో బక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా అన్నీ చర్యలు తీసుకున్నారు. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఆయా ఆలయాల్లో శానిటైజేషన్, మం చినీటి వసతి ఏర్పాటుచేశారు. కొన్ని చోట్ల చలువ పందిళ్లు వేసి అన్నదానం చేశారు. కాగా పెద్దసం ఖ్యల్లో భక్తులు హాజరు కావటంతో ఎటువంటి అ వాంచనీయ సంఘటలను జరుగకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకున్నారు. అనంతరం భక్తుల కు తీర్ధ ప్రసాదాలు అందజేశారు. మరి కొన్ని ఆల యాల్లో భక్తులు శివరాత్రి జాగారం చేసి రాత్రి మెత్తం ఆలయాల్లో నే ఉండి శివుని కృపకు పాత్రులు అయ్యారు.

## కళ్యాణోత్సవంలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి



ఆత్మకూరు, మార్చి8, ప్రభాతవార్త : మహాశివరాత్రి సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని శివాల యం లో శ్రీ అన్నపూర్ణాసమేత శ్రీ విశ్వేశ్వరస్వామి కళ్యా ణోత్స వానికి ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. నెల్లూరు జిల్లా పరిషత్ మాజీ చైర్మెన్ , ఉదయగిరి నియోజకవర్గ వైసిపి పరిశీలకులు బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డితో కలసి శివాలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే మేకపాటి అర్చకులు ఆలయ సాంప్ర దాయం ప్రకారం స్వాగతం పలికారు. ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి స్వామి, అమ్మవార్ల కళ్యాణోత్స వంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అ నంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే మేకపాటిని శాలు వాలతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. మేక పా టివిక్రమ్‌రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరునియో జకవర్గ ప్రజలందరూ సంతోషంగా ఉండాలన్నారు. ముఖ్య మంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన కొన సాగేలాఆశీర్వదించాలని స్వామివారిని కోరుకున్నారు.

## హనుమంతసేవ ఉత్సవంలో శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి



**బుచ్చి మార్చి 8 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని రామకృ ష్ణానగర్‌లో కొలువువైఉన్న శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్స వాలలో భాగంగా స్వామి వారు హనుమంతసేవ ఉత్స వంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్ధప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమాలను ఆలయ కమీటి వారు పర్యవేక్షించారు.

## సంగమేశ్వరుని సన్నిధిలో మహాశివరాత్రి వేడుకలు



**సంగం మార్చి 8 ప్రభాతవార్త** సంగంలోని శ్రీ సంగ మేశ్వరుని సన్నిధిలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే వం గల్లు భీమేశ్వరుని సన్నిధిలో కూడా భీమేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషే కాలు చేశారు. దువ్వూరు కోటేశ్వరస్వామి వారి సన్నిధి లో. అన్నారెడ్డిపాళెంలోని శ్రీ జ్ఞానప్రసూ నాంబా తారకే శ్వరస్వామి వారి సన్నిధిలో మ హాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేకంగా అభిషేకాలు చేశారు. రుద్రాబిషేకాలు నిర్వహించారు. భక్తులుపాల్గొని స్వామి వారిని దర్శించుకొని తరించారు.

# క్రీడాకారునికి క్రమశిక్షణతో కూడిన క్రీడాస్ఫూర్తి అవసరం

**కోవూరు మార్చి 8 ప్రభాతవార్త** ప్రతి క్రీడాకారునికి క్రమశిక్షణతో కూడిన క్రీడాస్ఫూర్తి కలిగి ఉన్నప్పుడే క్రీడలలో మరింత రాణించగలుగుతారని నెల్లూరు జి ల్లా కబడి అసోసియేషన్ గౌరవాధ్యక్షులు రాష్ట్ర వ్యవ సాయసలహామండలి సభ్యులు నిరంజన్‌బాబురెడ్డి తెలిపారు. కోవూరులోని ప్రభుత్వ డిగ్రీ కళశాల నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డిక్రీడా ప్రాంగణంలో శుక్రవారం రాత్రి 70వ అంతర్‌జిల్లాల పురుషుల కబడి చాంపియన్ షిప్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సింహపురి క్రీడల పుట్టినిల్లు అని ఇప్పటికే కబడీ పోటీలలో నెల్లూరు జిల్లా క్రీడాకారులు రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో మంచి పేరు ప్రఖ్యాతలు సాధించారని అన్నారు. అదే స్ఫూర్తితో ప్రస్తుతం జరుగుతున్న ఈ పోటీలను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేలా నిర్వాహకులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని అన్నారు. అదే విధంగా అఫైర్లు కూడా న్యాయ నిర్ణేత విషయంలో పారదర్శకంగా తీసుకొని నెల్లూరు జిల్లాకు మంచి పేరు తేవాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్ కబడి అసోసియేషన్ కార్యదర్శి పి.పద్మజాబాల మాట్లాడుతు 2024 సంవత్స రంలో తొలిసారిగా ఈ పోటీలను నెల్లూరు జిల్లా కోవూరులో నిర్వహిస్తున్నారని ఇందుకు జిల్లా అసోసియేషన్ కూడా ప్రత్యేకంగా చొరవ తీసుకొని ముందుకు సాగడం అభినందనీయమని అన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుండి వచ్చిన క్రీడాకారులు ఈ పోటీలలో క్రీడా స్పూర్తి కలిగి ఉండి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. ఫ్లెడ్‌లైట్ వెలుతురులో జరుగుతున్న ఈ పోటీలను క్రీడాభిమానులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో జిల్లా కబడి అసోసియేషన్ కార్యదర్శి టి .లవకుమార్, రెపరీ బోర్డు చైర్మన్



కృష్ణమూర్తి, జిల్లా అసోసియేషన్ కార్యదర్శి విజయా నందం, ఉపాధ్యాక్షులు పి.జాన్స న్, డిఎల్‌డిఎ డైరక్ట ర్ దినేష్‌రెడ్డి, జడ్‌పిటిసి సభ్యురాలు శ్రీలత, జలజీవన్ మిషన్ చైర్మన్ బాస్కర్‌రెడ్డి, ఎపిపోలీస్‌కోచ్ కోండలరావులు పలుసూచనలు చేశారు. అనంతరం తొలిపోటీని వెస్టు గోదావరి ,విజయనగరం జిల్లా జట్లు మద్య జరిగింది. ఈ సందర్భంగా క్రీడాకారులను ప్రజాప్రతినిదులు ,అసోసియేషన నేతలు పరిచయం చేసుకున్నారు. ఈ పోటీలు తిల కించేందుకు జిల్లా నాలుమూల నుండి క్రీడాభిమా నులు పెద్ద సంఖ్యలో హాజరైయ్యారు. కళాశాల ప్రిన్స పల్ డాక్టర్ లక్ష్మీప్రసూన ఉన్నారు.

## తెలుగుదేశం పార్టీలోనే మహిళలకు పెద్దపీట

కావలి, మార్చి 8 ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ పాలనలోనే మహిళలకు పెద్దపీట వేయడం జరిగిందని కావలి టిడిపి అసెంబ్లీ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్స వం సందర్భంగా కావలి టిడిపి కార్యాలయంలో శుక్రవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా కావ్య కృష్ణారెడ్డి పాల్గొని కేక్‌ను కట్ చేసి మహిళలకు అందజేసి మహిళా దినోత్స వ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళల కోసం టిడిపి విశేషంగా కృషి చేసిందన్నారు. మహిళలకు రిజర్వేషన్లు, మహిళల పేర్లతోనే పథకాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఓర్పు, సహనం కలిగిన వారు మహిళలన్నారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు మహిళలకు ప్రవేశపెట్టిన పథకాలు ఈ సందర్భంగా గుర్తు చేశారు. బాబు ష్యూరిటీ...భవిష్యత్‌కు గ్యారెంటీ పేరుతో మహిళలకు ఉచితంగా సంవత్స రానికి మూడు సిలిండర్లు ఇవ్వడం, బస్సు లో ఉచిత ప్రయాణం కల్పించడం



జరుగుతుందన్నారు. 18 సంవత్స రాలు నిండిన మహిళలకు నెలకు 1500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుంటుపల్లి శ్రీదేవి చౌదరి, రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి అలేఖ్య, టిడిపి అనుబంధ విభాగాల మహిళలు పాల్గొన్నారు.

## వైసిపిలో మహిళకు ప్రత్యేక గుర్తింపు

**నెల్లూరు రూరల్ మార్చి 8 ప్రభాతవార్త** వైసిపి ప్ర భుత్వలో మహిళకు పురుషులతో సమానంగా అన్ని రంగాలో మహిళకు ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం జరు గుతుందని ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి తెలి పారు. నెల్లూరులోని మాగుంట లేవుట్‌లోని జిల్లా వైసిపి కార్యలయంలో అంతర్జాతీయ మహిళ దినోత్స వం కార్యక్రమాని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి హజర్యారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు అన్ని రాజకీయ పదవులో 50 శాతం మహిళలకు కేటాయించారు. మహిళకోసం ప్రత్యేక చట్టం తీసుకోని వచ్చి దిశ, మహిళ రక్షణ, వంటి అనేక కార్యక్రము చేపట్టారన్నారు. మహిళకు జగనన్న చేయూత, అమ్మ ఒడి, అసరా, విద్యా కానుక పధకాలను తీసుకోని వచ్చి మహిళ పక్షపాతిగా నిలిచారన్నారు. జిల్లా పరిషత్ చెర్మన్ అనం అరుణమ్మ మాట్లడుతూ రాష్ట్రంలో అన్ని పదవుల్లో మహిళకు సమానంగా పదవులు ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని పేర్కొ న్నారు. వైసిపి మహిళ నాయకులకు, అంతర్జాతీయ మహిళ దినోత్స వం సందర్భంగా సన్మానించారు.




ముందుగా కేక్ కట్ చేసి మహిళలకు శుభాంక్షాంకలు తెలిపారు. ఈకార్యక్రములో నగర్ మేయర్ స్ర వంతి, జిజిహెచ్ ఎస్ కోఆర్దినేటర్ లక్ష్మి సునంధ, కార్పోరేట్ మొయిళ్ళ గౌరి, దాసరి అమృత, నగర అధక్షులు పెంచల్‌రెడ్డి, విజయ డైరి చెర్మన్ రంగారెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

## న్యూ లిటిల్ ఫ్లవర్‌లో అకట్టుకున్న ఈ డాక్ కార్నివల్ డే



**కోవూరు, మార్చి8(ప్రభాతవార్త** కోవూరులోని కోనమ్మ తోటలో వున్న న్యూ లీటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో ఈ డాక్ కార్నివల్ డే కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ వై.నందకిశోర్ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ సందర్భంగాచిన్నారులు చేపట్టిన పలు నాటికలు,ప్రదర్శనలు, తల్లితండ్రులను ఎంతగానో అకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఈ డాక్ ఎడ్యుకేషనల్ రిజనల్ కో ఆర్డినేటర్ అభిషాంత్ ఇటువంటి కార్యక్రమాల వలన విద్యార్థులలో దాగి వున్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వస్తాయాన్నారు. అనంతరం ప్రస్తుతం అమలు అవుతున్న విద్యావిధానాన్ని గురించి తల్లితండ్రులుకు వివరించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ డిఐజి గిరి కుమార్ చేపట్టిన పర్‌ఫెక్ట్ షో అందరిని అకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ అనిత, ఉపాధ్యాయులు,విద్యార్థులు వున్నారు.

## నేడు కొమ్మలపూడికి వ్యవసాయ మంత్రి రాక

మనుబోలు, మార్చి 8, ప్రభాతవార్త మండలంలోని కొమ్మలపూడి గ్రామానికి రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి శనివారం ఉదయం విచ్చేయనున్నారు. ఈ మేరకు మంత్రి పర్యటన కార్యక్రమం ఖరారైందని ఆ గ్రామ సర్పంచ్ బి.వేణు తెలిపారు. గత నెలలో టీడీపీ ఆధ్వర్యంలో గ్రామంలో మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ కందుల పెంచిలయ్య, మరికొంత మంది వైకాపా నాయకులు టీడీపీలో చేరారు. దీనికి ధీటుగా తెలుగుదేశం పార్టీకి చెందిన కొందరిని శనివారం పార్టీలోకి చేర్చుకునేందుకు మంత్రి వస్తున్నట్లు సమాచారం. మంత్రికి ఘనంగా స్వాగతం పలికేందుకు సర్పంచ్ వేణు భారీ ఏర్పాట్లు చేశారు. గ్రామంలో పలు చోట్ల పెద్ద ఫ్లెక్సీలతో మంత్రికి స్వాగతం పలికేందుకు వైకాపా నాయకులు ముమ్మర ఏర్పాట్లు చేసేశారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి కళ్యాణోత్సవం



వింజమూరు, మార్చి8,ప్రభాతవార్త :వింజమూరులోని విరాట్‌నగర్‌లో వేంచేసియున్న శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణోత్సవాన్ని ఉభయకర్తలు అంగరంగవైభవంగా నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి-గోవిందమ్మలకు కళ్యాణం నిర్వహించారు. ఉదయాన్నే ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. స్వామివారిని, అమ్మవారిని సర్వాంగసుందరంగా అలంకరించి కళ్యాణవేదికకు చేర్చారు. కళ్యాణ నిర్వాహకులుగా సంక్రాంతి రమణయ్య-వెంకటమ్మలు వ్యవహరించారు. ఈకార్యక్రమాన్ని సుబ్రహ్మణ్యమాచార్యులు, భాస్కరాచార్యులు శాస్త్రోక్తంగా వేదమంత్రాలతో కళ్యాణం నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వింజమూరు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో వీరబ్రహ్మేంద్రస్వామి భక్త బృందం , సంక్రాంతి శ్రీనివాసులు, రాజేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి సందర్భంగా పోటెత్తిన భక్తులు

మనుబోలు, మార్చి 8, ప్రభాతవార్త మండలంలో శుక్రవారం శివరాత్రి సందర్భంగా శివాలయాలు శివనామస్మరణతో భక్తుల దర్శనాలతో కనిపించాయి. మండల కేంద్రమైన మనుబోలు బ్రహ్మేశ్వరాలయం, కండలేరు గట్టున పరుశురాముడు చేత ప్రతిష్టించిన కామాక్షి తాయి సమేత సంగమేశ్వర ఆలయం భక్తులతో పోటెత్తింది. కండలేరు గట్టున ఉన్న శ్రీ కామాక్షి తాయి సమేత సంగమేశ్వర స్వామి ఆలయం వద్ద వ్యవసాయ మండలి అధ్యక్షులు జెట్టి సురేంద్రరెడ్డి, పవిత్ర దంపతుల చేత అర్చకులు పణీంద్ర, నాని స్వాములు కళ్యాణం జరిపించారు. ఈ కళ్యాణాన్ని పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని వీక్షించారు. అనంతరం స్వామివారి దేవాలయంలోకి భక్తులు భారీ ఎత్తున క్యూలో నిలబడి అష్టలింగాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇక్కడ స్వామివారి కళ్యాణానికి ఏర్పాట్లు జరిగాయి. అనంతరం భక్తులకు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. మహిళలు, రైతులు, సెలబ్రెటీలు పెద్దసంఖ్యలో ఇక్కడకు శివరాత్రి సందర్భంగా విచ్చేశారు. నెల్లూరు, గుడూరు మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు పాల్గొన్నారు. అలాగే వెంకన్నపాలెం, బద్దివోలు, పిడూరుపాలెం, కట్టువపల్లి, కొలనకుదురు, లక్ష్మీనరసాపురం గ్రామాల్లో శివరాత్రి సందర్భంగా భక్తులు పూజలు చేశారు. రాత్రికి జాగారం చేసి భజనలు చేశారు.

## పలు రంగాల్లోని మహిళల్ని సత్కరించిన పెన్షనర్స్ అసోసియేషన్



కావలి రూరల్, మార్చి 8 ప్రభాతవార్త కావలిలోని పెన్షనర్స్ భవనంలో శుక్రవారం కావలి తాలూకా పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ శైలజ, అంతర్జాతీయ క్రీడాకారిణి వై.కోటేశ్వరమ్మ, విశ్రాంత ప్రధానోపాధ్యాయిని సి.శారద, మహిళా జర్నలిస్ట్ ఎస్.ప్రభావతి, గాయని ఉమ్మాశర్మ, జమయతే ఇస్లామి ఇ హింద్ కార్యకర్త ఎస్.కె.ఫాతిమా, జమున, ప్రియదర్శిని మహిళా మండలి నిర్వాహకురాలు ఎస్.కె.ఖాదర్‌బీలను దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించి పూలమొక్కలను బహుమతిగా అందజేశారు.ఈ సందర్భంగా పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల రమణయ్య, కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్, పెన్షనర్స్ అసోసియేషన్ సలహాదారు సి.శారదలు అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. శ్రామిక మహిళా హక్కుల పోరాటదినం స్ఫూర్తిగా నేటికీ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. వచ్చే ఏడాది నుంచి మహిళలకు వివిధ పోటీలు నిర్వహించి మహిళా దినోత్సవాన్ని మరింత విశిష్టంగా జరుపుతామని పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆకుల రమణయ్య, కార్యదర్శి సాయిరాంసింగ్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరులో శివరాత్రి వేడుకలు



**అల్లూరు, మార్చి 8 ప్రభాతవార్త** మహాశివరాత్రి సందర్భంగా అల్లూరులోని శ్రీ కామాక్షి సమేత సిద్దేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా పెద్దసంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు.ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకాలు అనంతరం స్వామి వారిని ఆలయ ప్రధాన అర్చకులు అనిల్‌స్వామి ప్రత్యేక పూలతో అలంకరించారు.ఆలయ కమిటీ చైర్మన్ మేడా రామకృష్ణారెడ్డి,ఇవో చిట్టిబాబు, ఆలయ కమిటీ సభ్యులు మేడా నిరంజన్‌రెడ్డి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఏర్పాట్లను పర్యవేక్షించారు. సాయంత్రం ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## ఈనెల 10న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులాల ప్రవేశ పరీక్ష



**నెల్లూరు టౌన్, మార్చి 8, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థలో 5వ తరగతి, జూనియర్ ఇంటర్మీడియట్ ఆంగ్ల మాధ్యమంలో అడ్మిషన్ల కొరకు ఈనెల 10వ తేదీ, ఆదివారం ప్రవేశపరీక్ష నిర్వహించనున్నట్లు సాంఘిక సంక్షేమ గురుకులాల సమన్వయ అధికారిణి హేమలత తెలిపారు. ఇందులో భాగంగా పరీక్షకు కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ జిల్లా కేంద్రానికి చేరాయని ఆమె తెలిపారు. ఈనెల 7వ తేదీన సంబంధిత చీఫ్ సూపరింటెండెంట్లు, అబ్జర్వర్లకు సమావేశం నిర్వహించి కాన్ఫిడెంషియల్ మెటీరియల్‌లను అందజేశామన్నారు. ఆయా చీఫ్ సూపరింటెండెంట్లు, అబ్జర్వర్లు ఆ కాన్ఫిడెన్షియల్ మెటీరియల్‌ను అదే రోజు సాయంత్రం సంబంధిత పోలీసు స్టేషన్లలో భద్రపరచడం జరిగిందన్నారు. జిల్లాలోని 8 డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురుకులాల్లో ఈనెల 10న ప్రవేశ పరీక్ష నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని పేర్కొన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో 5వ తరగతిలో 640 సీట్లకు గాను మొత్తం 2,056 మంది మరియు జూనియర్ ఇంటర్మీడియట్‌లో 480 సీట్లకు గాను మొత్తం 2,346 మంది దరఖాస్తు చేసియున్నారని అన్నారు. 5వ తరగతి ప్రవేశ పరీక్ష ఈనెల 10వ తేదీ ఉదయం 10గంటల నుండి 12వరకు, జూనియర్ ఇంటర్మీడియట్ ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2గంటల నుండి 4.30 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యార్థులు హాల్ టికెట్లు వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొని పరీక్షకు హాజరు కావాలని, విద్యార్థులు పరీక్షకు ఒక గంట ముందుగా పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని, విద్యార్థులు దరఖాస్తు చేసుకున్న పరీక్షా కేంద్రంలో మాత్రమే పరీక్షకు హాజరు కావాలని ఆమె స్పష్టం చేశారు. పరీక్షకు హాజరైన విద్యార్థులు బ్లాక్ లేదా బ్లూ, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ, హాల్ టికెట్ తప్పనిసరిగా తమ వెంట తెచ్చుకోవాలని ఆమె సూచించారు. అలాగే ప్రవేశ పరీక్షకు హాజరై విద్యార్థులు తప్పనిసరిగా మాస్కు ధరించి పరీక్షా కేంద్రానికి హాజరుకావాలని సూచించారు. విద్యార్థులు మరింత సమాచారం తెలుసుకునేందుకు ఆయా పాఠశాల లేదా కళాశాల ప్రిన్సిపాల్‌లను సంప్రదించాలని సూచించారు. అలాగే పరీక్షల విషయంలో సమస్యలు ఉంటే 8247358603, 9494090137, 9885732146 మొబైల్ నెంబర్లకు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని ఆమె కోరారు.

## స్త్రీ సమానత్వం ప్రగతికే మూలం



**వింజమూరు,మార్చి8,ప్రభాతవార్త** : సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే ప్రగతికి మూలమని రిటైర్డ్ డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ మాశిలామణి పేర్కొన్నారు. శుక్రవారం అంతజర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని హాస్పెటల్లో ఘనంగా మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జయ హాస్పెటల్ వైద్యులు రేష్మ, డాక్టర్ రాజశేఖర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్ మాశిలామణి మాట్లాడుతూ ఎన్నో కష్టాలు, బాధలను తట్టుకుంటూ అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ జీవితగమనంలో ముందుకు సాగుతూ తమదైన శైలిలో మహిళలు అన్ని రంగాల్లో మారుతున్న కాలానికి అనుగుణంగా పురుషులతో సమానంగా పోటీపడి రాణించాలన్నారు. అవని నుంచి అంతరిక్షం వరకు ప్రతి చోట మహిళలు తమదైన ముద్ర వేసుకుంటూ ముందుకు వెళుతున్నారన్నారు. పలుచోట్ల లింగవివక్ష ఉన్న ఘటనలు నేటికీ వెలుగు చూస్తున్నాయన్నారు. సామాజికంగా వెనుకుబాటును తరిమికొట్టే శక్తిగా మహిళా లోకం స్వశక్తితో ఎదగాలన్నారు. సమాజ నిర్మాణంలో సగభాగమైన స్త్రీ సమానత్వమే ప్రగతికి మూలమన్నారు. నేడు వ్యాపార, రాజకీయ, వైద్య, విద్య, ఉద్యోగ, సామాజిక , క్రీడారంగాల్లో రాణిస్తూ అటు కుటుంబానికి , ఇటు వృత్తికి సమాన ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. లాలించే అమ్మగా ఆప్యాయతను పంచే సోదరిగా, జీవితాంతం తోడుండే సహచరిగా ఇలా ఎన్నో విధాలుగా మహిళలు తమ సత్తా చాటుతున్నారన్నారు. అనంతరం డాక్టర్ రేష్మ మాట్లాడుతూ సమాజ పుట్టుకకు కారణం మహిళ అన్నారు. మాతృస్వామిక వ్యవస్థలో మహిళలే కుటుంబాలు నడిపారన్నారు. ఏ ఇంట్లో అయితే మహిళలు ఇంటిని గొప్పగా నడుపుతారో ఆ ఇంట్లో సుఖసంతోషాలు ఉంటాయన్నారు. దేశంలో మహిళను అత్యంత శక్తివంతమైనవారిగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సమాన అవకాశాలు కల్పించాలన్నారు. పురుషులతో సమానంగా మహిళలు పోటీ పడుతున్నారన్నారు. మహిళ సృష్టికే ఒక కానుక ఆమె శక్తి అపారం ఆమె యుక్తి అమూల్యమన్నారు. మహిళా శక్తి ముందు ఏ శక్తి నిలవలేదని, సమాజంలో మహిళా శక్తి ముఖ్యమన్నారు. అనంతరం హాస్పెటల్లోని మహిళా ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. డాక్టర్ సతీమణి నిర్మల, డాక్టర్ ప్రశాంత్, ప్రీతిక, సిబ్బంది మల్లిఖార్జున, కీర్తన, శాలిని , ప్రేమలీల, సుజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివరాత్రి వేడుకలు



**వింజమూరు,మార్చి8,ప్రభాతవార్త** : వింజమూరు మండలంలో మహాశివరాత్రిని పురస్కరించుకొని శుక్రవారం ఆలయాలు శివనామ స్మరణతో హోరెత్తాయి. వింజమూరులోని శ్రీగంగా సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం, తిరుమలానగర్‌లో వెంకటేశ్వరస్వామి ఆలయం, చెన్నకేశవ స్వామి ఆలయం, అయ్యప్పస్వామి ఆలయం, నల్లగొండ్లలోని శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హరహర మహాదేవ శంభో శంకర అంటూ స్వామిని కీర్తిస్తూ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి.

## ఉదయగిరి సబ్‌స్టేషన్ పరిధిలో కరెంట్ కోత



ఉదయగిరి, మార్చి8, ప్రభాతవార్తమండలకేంద్రమైన ఉదయగిరిలోని సబ్‌స్టేషన్ పరిధిలోగల గండిపాలెం, పెద్దిరెడ్డిపల్లి, వరికుంటపాడు, విద్యుత్ సబ్‌స్టేషన్లను సాదారణ మరమ్మత్తుల కారణంగా ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో శనివారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్‌శాఖ ఏఈ షేక్.ఖుర్దుస్‌భాషా తెలిపారు.కావున స్థానిక ప్రజలు పరిస్థితిని గమనించి సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

## 70వ అంతర్ జిల్లాల కబడ్డీ పోటీల దృశ్య మాలిక





## 40లక్షలతో సిసిరోడ్లు , డ్రైనేజీకి భూమి పూజ



**వింజమూరు,మార్చి8,ప్రభాతవార్త** : వింజమూరులోని 5వ సచివాలయ పరిధిలోని బిసికాలనీ, సుజాతనగర్, బొమ్మరాజు చెరువు , కరెంట్ ఆఫీస్ సెంటర్ ప్రాంతాల్లో సచివాలయానికి ప్రభుత్వం కేటాయించిన 40లక్షల రూపాయలతో సిసిరోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శుక్రవారం సర్పంచ్ నల్లగొండ్ల సృజన భూమి పూజ నిర్వహించారు. స్థానిక బిసికాలనీలోని కనియంపాటి బజార్‌కు సిసి రోడ్డు నిర్మాణానికి పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతి ప్రాంతం అభివృద్ధి చెందాలన్న సంకల్పంతో ప్రతి సచివాలయ పరిధిలో లక్షలాది రూపాయలతో సిసి రోడ్లు, డ్రైన్‌లు, ఇతర సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారన్నారు. పేదలకు ఇంటివద్దకే పరిపాలన అందించాలన్న సంకల్పంతో వార్డు, గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసి ఇంటివద్దకే ప్రభుత్వ పథకాలను అందిస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో జగన్న మరోదపా ముఖ్యమంత్రిగా ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే గామేకపాటి రాజగోపాల్‌రెడ్డిలు అత్యధిక మెజార్టీతో గెలుపొందుతారని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు గణపం రమేష్‌రెడ్డి, భోజనపు గోపి, సూరం వినోద్‌రెడ్డి, వార్డుమెంబర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీనర్సింహస్వామి సన్నిధిలో మాజీమంత్రి



వింజమూరు, మార్చి8,ప్రభాతవార్త : వింజమూరు మండలం నల్లగొండ్ల గ్రామంలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీలక్ష్మీనర్సింహస్వామిని మాజీ మంత్రి, వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు సత్యనారాయణాచారి, ఆలయ ధర్మకర్త అన్నపురెడ్డి మోహన్‌రెడ్డి, కుటుంబ సభ్యులు ఆనం రామనారాయణరెడ్డికి ఆలయ మర్యాదలతో , పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు.ఆనం స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా నల్లగొండ్ల లక్ష్మీనర్సింహస్వామి ని దర్శించుకోవడం ఎంతో అదృష్టమన్నారు. ఆయన వెంట మాజీ ఎఫ్‌సిఐ డైరెక్టర్ అంకినపల్లి ఓబులురెడ్డి, ఎల్‌సి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సిపియం నేత రఘురామిరెడ్డి మృతి



**అల్లూరు, మార్చి 8 ప్రభాతవార్త** అల్లూరు మండల కమ్యూనిస్ట్ పార్టీ నేత వాసా రఘురామిరెడ్డి శుక్రవారం మృతి చెందారు. ఆయన మృతదేహానికి జిల్లా కమ్యూనిస్టు నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన అంత్యక్రియలలో సిపియం నేతలు పాల్గొన్నారు.

## విద్యుత్ దీపకాంతులతో అలరారిన కావలి శివాలయం



కావలి, మార్చి 8 ప్రభాతవార్త మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా విద్యుత్ దేదీప్యమాన కాంతులతో శ్రీ దుర్గాభ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి(కావలి శివాలయం) అలరారింది. శుక్రవారం శివనామస్మరణ హోరులో భక్తులు శివపార్వతులను దర్శించుకున్నారు. తెల్లవారుజాము నుంచి రాత్రి వరకు భక్తులు క్యూలో నిలబడి ఆదిదంపతులను దర్శించుకున్నారు.ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం నుంచి కిలోమీటరు దూరంలో భక్తులు క్యూలో నిలబడి స్వామి వారిని దర్శించుకున్నారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఆలయ అనువంశిక అర్చకులు ఎ.ఆర్.శశిధర్‌గురుకుల్ శివపార్వతులకు ప్రత్యేక అలంకారాలు నిర్వహించి భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

## కన్నుల పండుగా శ్రీరాజరాజేశ్వరీదేవి సమేత నీలకంఠశ్వరుని కళ్యాణం



కలువాయి మార్చి 8 ప్రభాతవార్త మంగళవాయిద్యాలు..... ముత్యాల తలంబ్రాలు,,,, వేద మంత్రోచ్చరణ నడుమ కన్నుల పండుగగా శ్రీరాజరాజేశ్వరీ సమేత నీలకంఠశ్వరుని కళ్యాణం శుక్రవారం వేదపండితులు నిర్వహించారు. శివరాత్రి పండుగ ను పురస్కరించుకొని మండలంలోని శివాలయాలలో విశేషపూజలు, కళ్యాణ మహోత్సవాలు,పూజా కార్యక్రమాలను నిర్వహకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కలువాయిలోని శివాలయంలో నిర్వహించిన పూజా కార్యక్రమాలలో ఉదయం స్వామి వారికి రుద్రాభిషేకంతో పాటు విశేష పూజలు నిర్వహించారు.అనంతరం కళ్యాణ మహోత్సవం నిర్వహించగా పెద్దఎత్తున భక్తులు పాల్గొని స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు.మద్యహ్నం శివభక్త మండలి ఆద్వర్యంలో పెద్ద ఎత్తున అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.సాయింత్రం విశేష అలంకరణలో స్వామి అమ్మవారు నంది వాహనంపై కొలువుతీరి గ్రామంలో నిర్వహించిన గ్రామోత్సవంలో భక్తులకు దర్శన బాగ్యం కల్పించారు.దేవస్ధానం నందు లింగోద్భవ కాల పూజలు అలయ అర్చకులు నరసింహరావు స్వామి ఆద్వర్యంలో విశేషంగా నిర్వహించారు.కళ్యాణ మహోత్సవానికి ఉభయకర్తలుగా చల్లా రఘురామిరెడ్డి,ఇందిరా, చల్లా సాయితేజారెడ్డి, స్వరూపా దంపతులు వారు కుటుంబసభ్యులు వ్యవహారించారు. కలువాయిలోని శివాలయంలో వెలిసియున్న శ్రీరాజరాజేశ్వరీదేవి సమేత నీలకంఠశ్వరస్వామి వారు పశ్చిమ ముఖులుగా ఉండడం విశేషం,స్వామి వారిని సద్యోజాత లింగస్వరూపుడని కోరిన కోర్కులు తీర్చే స్వామిగా అత్యంతశ్రేష్ట మైనదిగా ఇక్కడ విశిష్టత

# వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాలు



బిట్రగుంట, మార్చి 8 ప్రభాతవార్త బోగోలు మండలంలో శుక్ర వారం వైభవంగా మహాశివరాత్రి ఉత్సవాల్ని నిర్వహిం చారు. మండలంలోని పలు శైవ క్షేత్రాలలో ప్రత్యేక అభిషే కాలు, శివపార్వతుల కళ్యాణాలు, అన్నదానాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిం చారు. సోమేశ్వరపురం లోని సోమేశ్వర ఆలయంలో, జువ్వలదిన్నె రామలింగేశ్వర దేవ స్థానంలో, విశ్వనాధరావుపేట, బోగోలు, రామస్వామిపాలెం శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి.

# ఎవరు అవినీతిపరులో చర్చకు సిద్దమా



**బిట్రగుంట, మార్చి 8 ప్రభాతవార్త** బోగోలు మండలంలో అధికారంలో వున్న వైసిపి నేతలు అవినీతికి పాల్పడ్డారా లేదా టిడిపి నేతలు అవినీతికి చేశారా అన్న విషయంపై బహిరంగ చర్చకు సిద్ధమా అని మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్ టిడిపి నేతలకు సవాల్ విసిరారు. మండల వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై విశ్వనాధరావుపేట పంచాయతీలో టిడిపి నుంచి మాజీ ఉపసర్పంచ్ దేవరకొండ భాస్కర్ అనుచరులు భారీ ర్యాలీతో పార్టీలో చేరడాన్ని టిడిపి నేతలు జీర్ణించుకోలేక తమపై బురదజల్లడం సరికాదన్నారు. తమ పార్టీ నేతలపై దుష్ప్రచారం చేస్తున్న వీరు గతంలో నీరు-చెట్టు పనులలో, కాలువ పూడికతీతలో అక్రమార్జనకు పాల్పడ్డారని ఆరోపించారు. ఇకనైనా విమర్శించేటప్పుడు ఆలోచించి మాట్లాడాలని తమ పార్టీలోకి చేరే వారందరూ గతంలో టిడిపిలో సభ్యత్వం పొందిన వారేనని ఆధారాలతో చూపించారు. ఈ సమావేశంలో మండల యువత అధ్యక్షులు మేకల శ్రీనివాసులు,సీనియర్ నేతలు తుమ్మల రమణయ్యనాయుడు, ఉప్పాల మాచర్ల, ఎంపిటిసిలు ఎ.కె.సుందర్‌రాజ్, మల్లి మోహన్, కోఆప్షన్ సభ్యుడు నాయబ్ రసూల్, నేతలు మన్సన్ బాషా, షమీవుల్లా, ఆవుల దావీద్, గోగుల రాజయ్య, దేవరకొండ భాస్కర్, బొంతా సుధీర్, కోతల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 38వ వార్డులో టిడిపి గెలుపుకు ఇంటింటి ప్రచారం



**కావలి రూరల్, మార్చి 8 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని 38వ వార్డులో 5వ క్లస్టర్ ఇన్‌చార్జ్, పట్టణ టిడిపి అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ సూచనలతో వార్డు టిడిపి ఇన్‌చార్జులు బెజవాడ రవీంద్ర, బెజవాడ ప్రసన్నకుమార్‌ల ఆధ్వర్యంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ గెలుపుకోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి, నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను గెలిపించాలని ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుకు ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ ఏటూరి శివకుమార్, బూత్ కన్వీనర్లు పత్తిపాటి వెంగబాబు, గోగినేని సుబ్బారావు, వార్డు టిడిపి కమిటీ సభ్యులు కరసాల భాస్కర్‌నాయుడు, ఇంటూరి భాస్కర్‌నాయుడు, ముప్పలనేని సత్యనారాయణ, బెజవాడ మనోజ్‌కుమార్, వార్డు నాయకులు కాకు గౌతమ్, పొంగూరు బాలాజీ, పొంగూరు పవన్‌కళ్యాణ్, వల్లూరు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# పసుపులేటి గూటికి 12వ వార్డు వాలంటీర్లు



**కావలి రూరల్, మార్చి 8 ప్రభాతవార** కావలి పట్టణంలోని 12వ వార్డు వాలంటీర్లు వాణి, జయంతి, మాల్యాద్రిలు దావులూరు శ్యామ్‌సన్ ఆధ్వర్యంలో శుక్రవారం పసుపులేటి సుధాకర్ శిబిరంలో చేరారు. వారందరికి పసుపులేటి సుధాకర్ కండువాలు వేసి తన శిబిరంలోకి ఆహ్వానించారు. మీ అందరికి అండగా వుంటానని పసుపులేటి తెలిపారు.దావులూరి శ్యామ్‌సన్‌ను పసుపులేటి సుధాకర్ అభినందించారు.

# మహిళ బాగుంటేనే దేశం బాగుంటుంది




నెల్లూరు రూరల్ మార్చి 8 ప్రభాతవార్త మహిళలు బాగుంటే దేశము కుటుంబ సమాజం అందరు బాగుం టారని నెల్లూరు బిషఫ్ ఎండి ప్రకాశం సూచించారు.నెల్లూరు రూరల్ డిఎస్ ఎస్ ప్రైమరీస్ సెంటర్‌లో నెల్లూరు డయోసీస్ సోషల్ సర్వీస్ సొసైటి ఆద్వర్యంలో ఘనంగా ఇంటర్ నేషనల్ ఉమెనస్ డే నిర్వ హించారు.ఈకారక్రములో పలువురు మహిళను సన్మానించారు.ఈకారక్రములో పి,జోసఫ్,జి,మరియ మ్మ,కె,డోమిక్సి రెడ్డి డాక్టర్ హరిత,విజయలక్ష్మి,జడ్పి స్కూల్ ప్రధానోప్యాయదాయలు,జ్యోతిర్మయి,తదితరులు పాల్గోన్నారు.

# టీడీపీ సీనియర్ మహిళలను సన్మానించిన ధర్మవరం



**నెల్లూరు మార్చి 8, ప్రభాతవార్త-వైద్యం** అంతర్జాతీయ మహిళా అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా నగరంలోని గుప్తాపార్కు సెంటర్‌లో ఉన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షుడు ధర్మవరం సుబ్బారావు టీడీపీ కార్యాలయంలో, టీడీపీ 47వ డివిజను మాజీ కార్పొరేటర్ ధర్మవరం సుజాతరావు ఆధ్వర్యంలో పలువురు టీడీపీ సీనియర్ మహిళలకు పండ్లు, స్వీట్లు ఇచ్చి, శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా సుబ్బారావు పాల్గొని మాట్లాడుతూ ఏపీలో అరాచకపాలన, ఇప్పుడు తమ భద్రత, ఆత్మగౌరవం కోసం మహిళలు ఉద్యమించాల్సిన అవసరం ఏర్పడిందన్నాడు. అలాగే మాజీమంత్రి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో నగరంలోని మహిళలందరూ మహాశక్తిగా రోజురోజుకు బలపడుతున్నారని, ప్రతి ఒక్కరు ఎంతో ఉత్సాహంగా పార్టీకోసం పనిచేస్తున్నారన్నాడు. ఈ సన్మాన కార్యక్రమంలో పలువురు మహిళలు, నాయకులు పాల్గొన్నారు.

# టిడిపితోనే మహిళలకు సమాన హక్కులు



**వెంకటాచలం మార్చి 8 ప్రభాతవార్త** టిడిపి ప్రభుత్వ హయంలో మహిళలకు అన్ని రంగాల్లో సమాన హక్కు లు కల్పించడం జరిగిందిని మండల టిడిపి అధ్యక్షులు గుమ్మడి రాజా యాదవ్ తెలిపారు.వెంకటాచలంలో టిడిపి పార్టీ కార్యలయంలో మహిళ దినోత్సవ కార్యక్రమాని నిర్వహించారు.అనంతరం అయన మా ట్లడుతూ వైసిపి ఐదు ఏళ్ల పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని పేర్కొన్నారు.రానున్న ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వ అదికారంలోకి రావడం ఖ్యాయని మహిళలకు అన్ని రంగాల్లో సమాన హక్కులు కల్పిస్తామ న్నారు.టిడిపి మహిళను సన్మా నించాంకేక్ కట్ మహిళ దినోత్సవ శుభాంక్షాంకలు తెలిపారు.

# పనిలో మగవారు..మగువలే మిన్న




**నెల్లూరు మార్చి 8, ప్రభాతవార్త-వైద్యం** ఏ రంగాలోనైనా ఈ పని ఆ పని అనే తేడా లేకుండా, ప్రతి పనిలో పని ఒత్తిడిని అధిగమించడంలో మగవారి కంటే మగువలే మిన్నగా ఉన్నారని జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గునుకుల కిషోర్ కొనియాడారు. శుక్రవారం అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా నగరంలోని మద్రాసు బస్టాండు సమీపంలో ఉన్న ఇండియన్ రెడ్‌క్రాస్ సమావేశమందిరంలో కిషోర్ ఆధ్వర్యంలో, జనసేన పార్టీ జాతీయ మీడియా ప్రతినిధి వేములపాటి అజయ్ సూచనలతో పార్టీ కోసం పనిచేస్తున్న వీరమహిళలను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారనడంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదు.మహిళలకు ఓర్పు, సహనం, మనోబలం, ఔదార్యం కలబోసిన అమృతామూర్తులు మహిళలన్నారు. కుటుంబాల్ని చక్కదిద్దడంలోనే కాక రాజకీయాల్లో కూడా మగవారితో సమానంగా పోటీ పడుతున్న ప్రజలకు సేవలందించడంలో ముందంజలో ఉన్నారన్నాడు. పార్టీ పట్టుకొమ్మలు మహిళలని, ఈ సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియచేశాడు. రానున్న రోజుల్లో మరింతగా పార్టీ బలోపేతానికి అందరం కలిసికట్టుగా పనిచేయాలన్నాడు. అనంతరం మహిళలకు సన్మానం చేశారు. రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుందరరామిరెడ్డి, సీనియర్ నాయకుడు రవికుమార్, పవన్‌కళ్యాణ్, గుడి హరిరెడ్డి, నాగరత్నం, కృష్ణవేణి, రేణుక, నందిని, కస్తూరి, రాధమ్మ, నిర్మల, సుబ్బమ్మ, భారతి, హాసినా, ప్రసన్న, ఇందిరా, భవాని, సుదా, గంగిశెట్టి నరసింహ, ప్రశాంత్‌గౌడ్, శరవణ, మౌనిష్, కేశవ, ఇశాఖ్ తదితరులు పాల్గొన్నారు.

# రాపూరు బిట్ 1 సచివాలయంలో మహిళాదినోత్సవ వేడుకలు



**రాపూరు,మార్చి7ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులోని బిట్ 1 సచివాలయంలో శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకలు గ్రామ సర్పంచ్ భూపతి జయమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా సచివా లయం మహిళా ఉద్యోగులకువార్డు సభ్యులకు, పలు రకాలైన పోటీలు నిర్వహించారు. అనంతరం రాపూ రులోని మూడు సచివాలయాలలోపనిచేసే మహిళా ఉద్యోగులకు శాలువా కప్పి,పూలమాల వేసి,మో మెంటోలు అందజేసి సత్కరించారు. మహిళలుఅన్ని రంగాలలో నేటి సమాజంలో ముందుకు వెల్తున్నట్లు రాపూరు 7వ వార్డు సభ్యురాలు ఆరీపా తెలిపారు.ప్రతి ఒక్కరు సమాజంలో మహిళలను గౌరవించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నేతలు సచివాలయం సిబ్బంది వున్నారు.

# మదారాబాద్‌లో పోస్టాఫీస్‌ను కొనసాగించాలి



**అనుమసముద్రంపేట,మార్చి8,ప్రభాతవార్త** :ఏఎస్‌పేట మండలం చిరమన పంచాయతీలోని మదారాబాద్‌లో ఎన్నో ఏళ్ళుగా ఉన్న పోస్టాఫీస్‌ను ఇతర ప్రాంతానికి తరలించవద్దని గ్రామంలోనే పోస్టాఫీస్‌ను కొనసాగించాలని గ్రామస్తులు, మహిళలు కోరారు. ఈమేరకు గ్రామస్తులు మాట్లాడుతూ జిల్లా కేంద్రానికి సుమారు 70కిలోమీటర్ల దూరంలో ఉన్న మారుమూల గ్రామమైన మదారాబాద్‌లో 1959లో పోస్టాఫీస్‌ను ఏర్పాటు చేశారని అయితే అప్పటి నుండి ఈ కార్యాలయం ద్వారా ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. గ్రామంలోని రైతులు, వృద్ధులు, వ్యవసాయ కూలీలు, పొదుపు మహిళలు పోస్టాఫీస్‌లోనే ఖాతాలు ఏర్పాటు చేసుకొని నగదును జమచేసుకుంటూ అవసరమైనప్పుడు తీసుకుంటున్నట్లు తెలిపారు.గ్రామంలోని పోస్టాఫీస్‌లో నగదు పొదుపు చేసుకోవడం జరుగుతుందని ఎంతో ఉపయోగకరంగా ఉందని గ్రామస్తులు తెలిపారు. అయితే ఇటీవల మదారాబాద్‌లో ఉన్న పోస్టాఫీస్‌ను వేరే ప్రాంతానికి తరలిస్తున్నారని తెలియజేయడంతో గ్రామంలోని మహిళలు గ్రామస్తులు నిరసన తెలిపారు. గ్రామానికి రవాణా సౌకర్యం కూడా తక్కువగా ఉందన్నారు. ఈ విషయాలను జిల్లా అధికారులు స్పందించి మదారాబాద్‌లోనే పోస్టాఫీసును కొనసాగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈమేరకు ఇదే విషయాన్ని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డికి విన్నవించామని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో పోస్టాఫీస్ కొనసాగించేలా ఎమ్మెల్యే చొరవ చూపాలని విన్నవించారు. ఈకార్యక్రమంలో గ్రామస్తులు పిట్టు పుల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, కృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

# రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న కాకర్ల సురేష్



దుత్తలూరు,మార్చి8,ప్రభాతవార్త మండలంలోని దుత్తలూరు ఊరకొండపై వెలిసిన శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి.ఆలయ చైర్మన్ కంభం సిద్దారెడ్డి, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు.మహాశివరాత్రి సందర్భంగా ఉదయగిరి తెలుగుదేశం పార్టీ అభ్యర్ధి కాకర్ల సురేష్‌స్వామివారిని దర్శించుకుని తీర్ధప్రసాదాలు స్వీకరించారు.కాకర్ల సురేష్‌కి ఆలయ ధర్మకర్తలు వేదమంత్రాలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా కాకర్ల సురేష్‌మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతు తోడ్పాటు అందిస్తానని తెలిపారు.మహాశివరాత్రి సందర్భంగా చుట్టుపక్కల ఉన్న ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

దేవదాయ ధర్మదాయ శాఖ
శ్రీ వాకాటి సంజీవిశెట్టి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ - శ్రీ సర్వోదయ కళాశాల
నెల్లూరు నగరము, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

ఈ టెండరు-కమ్-సీల్డు టెండర్-కమ్-బహిరంగ వేలము

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా యావన్మందికి నెల్లూరు నగరము,G.N.T.రోడ్, R.T.C. బస్టాండ్ ఎదురుగా శ్రీ వాకాటి సంజీవిశెట్టి ఎడ్యుకేషనల్ ట్రస్టు - శ్రీ సర్వోదయ కళాశాలనకు హక్కు అనుభవము కలిగిన షెడ్యూలు దాఖలా ఖాళీ స్థలము దేవదాయశాఖ చట్టము 30/1987 మరియు సవిరించబడిన చట్టము 33/2007ప్రకారము శ్రీయుత కమీషనరు, దేవదాయ శాఖ,అమరావతి వారి అనుమతి ఉత్తర్వులు ఆర్.సి.నెం.డి2/సి.ఓ.ఇ.-14021(51)/బి8/2023, తేది 07-01-2023 ప్రకారము సదరు ఖాళీ స్థలము తాత్కాలిక షాపులు -14 లకు తేది 14-03-2024 గురువారం మధ్యాహ్నం 02-00 గంటలకు సదరు సంస్థ ప్రాంగణం నందు 11 సంవత్సరములకు లైసెన్సు యిచ్చుటకు నెలసరి బాడుగ చొప్పున ఈ-టెండరు కమ్, సీల్డు టెండరు.కమ్ బహిరంగ వేలం పాటలు నిర్వహించబడును. జి.యం.యస్.నెం:426 తేది 09-11-2025 మరియు కమీషనర్ వారి సర్క్యులర్ మార్గదర్శకాలు, సూచనలు, షరత్తులు ప్రకారం జరుపబడును.

ఇట్లు: ఈఓ కమ్ కరస్పాండెంట్

# వైభవంగ మహాశివరాత్రి పర్వదినం భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు



**జలదంకి,మార్చ్8,ప్రభాతవార్తః** మహాశివరాత్రి పర్వదినాన్ని జలదంకి మండలంలో వైభవంగ జరుపు కుంటున్నారు.ఈపండుగను పురష్కరించు కొని జలదంకి జానకీరామలింగేశ్వరస్వా మి,బ్రాహ్మణక్రాక, చామదల,చినక్రాక తదితర గ్రామాలలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. ఉదయం నుంచే స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు బారులుతీరారు.శివనామస్మరణతో ఆలయ ప్రాంగణాలు మారుమ్రో గాయి. స్వామిఅమ్మవార్లను దర్శించుకొని భక్తజనులు తన్మయత్నం చెందారు.,ఆయా ఆలయాల అర్చకులు అర్చనలు,ప్రత్యేకపూజలు నిర్వహించితీర్ధప్రసాదాలు అందజేశారు.భక్తులకు కొంగుబంగారమైన పరమశివుని ఆవిర్భవించిన శివరాత్రిని జనం ఉపవాసాలు,జాగరణలతో ప్రత్యేకంగజరుపుకుంటున్నారు.ఈసందర్భంగ ఆలయాలను సుందరంగ తీర్చిదిద్దడమే కాకుండ.విద్యుత్‌దీప కాంతులతో ఆలయాలను మిరుమిట్లు గొలిపేలా చేశారు.ఏర్పాటుచేసిన చలువపందెళ్ళు ప్రత్యేక ఆకర్షణగ నిలిచాయి.మూడురోజులు పాటు జరిగే ఈఉత్సవాలలో మొదటిరోజు పల్లకిసేవవంటివి చేపట్టారు.స్వామివారిని ప్రత్యేకంగ అలంకరించి హరహర మహాదేవశంభో అంటు గ్రామాలలో ఉత్సవం చేపట్టిన సందర్భంలో ప్రతిగడపముందు కాయకర్పూరం సమర్పించి నీటిని వారపోసి భక్తులు మొక్కుకున్నారు.రాత్రి వేళల్లో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.జలదంకిలో మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ,ఆలయ చైర్మన్ వాకా శ్రీనివాసులరెడ్డిలు ప్రత్యేక పర్యవేక్షణలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండ పకడ్బందీ ఏర్పాట్లుచేశారు.అలాగే బ్రాహ్మణక్రాకలో గొట్టిగుండాల మహదేవరెడ్డిచామదలలో శంకర్‌రెడ్డి,చినక్రాకలో ఎలమందారెడ్డిలు ఉత్సవాలను తగు ఏర్పాట్లతో దిగ్విజయంగ నిర్వహించారు.అందుకు గ్రామస్తులు తగు సహాయ సహకారాలు అందించడం విశేషం.

# టీడీపీలో చేరిన ఉదయ్



**నెల్లూరు మార్చి 8, ప్రభాతవార్త-వైద్యం** రూరల్ నియోజకవర్గం సారాయి అంగడి సెంటర్‌కి చెందిన ఉదయ్ తెలుగుదేశం పార్టీ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిల సమక్షంలో టీడీపీలో చేరారు. శుక్రవారం సారాయి అంగడి సెంటర్‌లో ఉదయ్ పార్టీలో భారీ సభను ఏర్పాటు చేశాడు, ఆయనతోపాటు వారి స్నేహితులు పార్టీలో చేరారు. వారందరికి ఎమ్మెల్యే పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ పాలనలో పేద ప్రజలు పడుతున్న కష్టాలను వివరించాడు. పేద ప్రజల ఆకలి తీర్చి అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను వైసీపీ మూసేసిందని శ్రీధర్‌రెడ్డి ఆవేదన వ్యక్తంచేశాడు. గతంలో ఉచితంగా ఇసుక దొరికేదని, దానిని ధరను నేడు ఆకాశాన్ని అంటే స్థాయికి తీసుకుపోయిన జగన్ వల్ల ఎంతో మంది మధ్య తరగతి ఇళ్ళు కట్టుకునేందుకు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నాడు. ఈ ప్రభుత్వం ఒక చేత్తో పది ఇచ్చి మరో చేత్తో రూ.100తీసుకుంటుదని ఆయన ఆరోపించాడు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించాడు. మరో మూడు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ రానుందని, ప్రజలందరూ వైసీపీకి తగిన బుద్ధి చెప్పాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చాడు.

# మహనీయుల విగ్రహాల నిర్మాణంకి 2.5లక్షల విరాళం



**దుత్తలూరు,మార్చి8,ప్రభాతవార్త** ఉదయగిరి నియోజకవర్గం మండల కేంద్రమైన సీతారామపురంలో 7మంది మహనీయుల విగ్రహాల ఏర్పాటుకి ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తనయుడు ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు భవిష్యత్తు తరాల ఆశాకిరణం మేకపాటి అభినవ్‌రెడ్డి శుక్రవారం దుత్తలూరులోని పార్టీ కార్యాలయంలో విగ్రహా కమిటి అధ్యక్షులు డా.కలివెల ఎలీషా కుమార్‌కి 2.5లక్షల అందజేశారు.ఈ సందర్భంగా ఎలీషాకుమార్ మాట్లాడుతూ మహనీయుల విగ్రహాలు ఏర్పాటుకి అభినవ్‌రెడ్డి దాతృత్వం అభినందనీయమని తెలిపారు.

# శివరాత్రి సందర్భంగా కిక్కిరిసిన శివాలయాలు



**ఉదయగిరి,మార్చి8,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని శివాలయాల్లో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివనామస్మరణలతో భక్తులతో కిటకిటలాడాయి.ముఖ్యంగా ఉదయగిరిలోని పురాతన వివాలయానికి భక్తులు శివయ్య దర్శనం కోసం పోటెత్తారు.శివరాత్రిని పురస్కరించుకుని అక్కి భాస్కర్‌రెడ్డి దంపతులు,బుజ్జిరెడ్డి దంపతులు శివపార్వత్రుల కళ్యాణాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవానికి మహిళలు పెద్దఎత్తున పాల్గొని శివపార్వతుల ఆశీర్వాదాలందుకున్నారు. భారీగా తరలి వచ్చిన జనసందోహానికి దేవాలయ కమిటీ సభ్యులు ఉచిత అన్నదానం నిర్వహించారు.అనంతరం శివపార్వతులు ఊరేగింపుగా ఉదయగిరి పట్టణ పురవీధులలో కోలాహలంగా రధంపైఊరేగింపుగా బయలుదేరారు.శివపార్వత కళ్యాణ రధ మహోత్సవంలో భక్తులు ఆనందోత్సాహాల మధ్య కోలాటాలు,సాంస్కఋతిక నత్య కార్యక్రమాలు నిర్వహిస్తూ శివపార్వతుల మీద తమ భక్తిని చాటుకున్నారు.అడిగిన కోరికలు తీర్చే కొంగుబరైన దేవాలయంలో భక్తులు భారీగా పాల్గొడం సంతోషంగా ఉదని దేవాలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# ప్రైవేటు పార్సిల్ వావాహనాల వలన బస్టాంర్ సెంటర్లో ట్రాఫిక్ కష్టాలు



**ఉదయగిరి,మార్చి8,ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని బస్టాండ్ సెంటర్‌కు చెందిన పార్మిల్ వాహనం ట్రాఫిక్ కలిగించే విధంగా దంటలు తరబడి బస్టాండ్ మధ్యలో భారీ వాహనాన్ని నిలిపివేసి ప్రజలకు తీవ్ర ఇబ్బందిని కలిగిసున్నారని స్థానిక వ్యాపారస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.డెలివరీ పాయింట్ల వద్ద సరుకులను అన్‌లోడ్ చేసి అక్కడి నుండి చిన్న చిన్న రిక్షాలు,ఆటోల ద్వారా దుకాణాలకు సరుకులు రవాణా చేయాల్సి ఉండగా రవాణా ఖర్చులు మిగిలించుకునేందుకు బాధ్యతా రహింతంగా ట్రాఫిక్ నిబంధనలు తుంగలోతొక్కి ప్రజలకు,వాహనదారులకు బస్టాండ్ సెంటర్లో ఉన్నా వ్యాపారస్తులకు తీవ్ర ఇబ్బందులు కలిగించడం ఆందోళనగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.గత కొన్ని నెలలుగా ఈ వ్యవహారం జరుగుతున్నపట్టటికీ ఎన్నిసార్లు చెప్పినా వారు తమ తీరు మార్చకోకపోగా అడిగిన వారని దుర్భాషలాడుతున్నారని వ్యాపారస్తులు వాపోయారు.ఇప్పటికైనా చర్యలు చేపట్టి ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించే విధంగా ప్రైవేటు పార్శిల్ వాహనాలు సెంటర్లో నిలవకుండా నిబంధనలు కఠినతరం చేయాలని వారు కోరుతున్నారు.

## శివ నామస్మరణలతో మారమోగిన శైవక్షేత్రాలు



**రాపూరు, మార్చి8ప్రభాతవార్త** మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాపూరు మండలంలోని శైవక్షేత్రాలు శివనామస్మరణలతో మారు మోగిపోయాయి. ఇందులో భాగంగా రాపూరు..రాజంపేట రోడ్డులోని ఘాట్‌లో వున్న శ్రీ సిద్దిలేశ్వర స్వామివారి ఆలయానికి శుక్రవారం ఉదయం నుండే పెద్ద ఎత్తున భక్తులు చేరుకోని అక్కడ వున్న నీటి గుండంలో స్నానాలు ఆచరించి,స్వామి వారిని దర్శించుకోని పూజలు నిర్వహించారు. అకిలివలస గ్రామానికి 7 కిలోమీటర్ల దూరంలోదట్టమైన కొండల మధ్య వున్న మామిడి కోనలోని మల్లయ్య స్వామిని భక్తులు కాలినడకన వెళ్లి దర్శించుకోనిఅభిషేకాలు నిర్వహించి పూజలు నిర్వహించారు. పెంచలకోన సమీపంలోని అడవులలో వున్న భైరవకోనలోనిస్వామి వారిని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకోని పూజలు నిర్వహించారు. మండలంలోని అతి పూరతనమైనశివాలయమైన పెనుబర్తి గ్రామంలోని శ్రీ ఉదుమేశ్వర స్వామి వారి ఆలయంలో ఉదయం ప్రత్యేకంగా స్వామి వారికి అభిషేకాలు,మద్యాహ్నం అన్నదాన కార్యక్రమం,కామాక్షీ సమేత ఉదుమేశ్వర స్వామి వారి కళ్యాణం నిర్వహించారు.సాయంత్రం కామాక్షీ సమేత శ్రీ ఉదుమేశ్వర స్వామి వారి గ్రామోత్సవం వైభవంగా మండల వైసిపి యూత్ నాయకులు కొప్పల లీలా మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు మాదమాలశ్రీహరి రెడ్డి, ఆదిరెడ్డి, రామసుబ్బా రెడ్డి పెద్ద ఎత్తున భక్తులు,గ్రామస్తులు వున్నారు.

## విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి




**కావలి రూరల్, మార్చి 8 ప్రభాతవార్త** విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు దూరంగా వుండి క్రమ శిక్షణతో చదివి ఉన్నత స్థాయికి చేరుకుని మీ పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకు రావాలని కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. కావలి కోఆపరేటివ్ కాలనీలోని కాకతీయ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో పాఠశాల కరస్పాండెంట్ జాకబ్ ఆధ్వర్యంలో డైరెక్టర్ మంజుల పర్యవేక్షణలో ప్రధానోపాధ్యాయిని ఫైవ్‌రోజ్ అధ్యక్షతన పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి కావలి రూరల్ సిఐ కె.శ్రీనివాసరావు ముఖ్యఅతిధిగా పాల్గొని అత్యధిక మా ర్కులు సాధించిన విద్యార్థులకు, వివిధ రకాల పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు మెమోంటోలు, మెడల్స్‌ను ప్రదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. విద్యార్థులు, యువత ఎక్కువుగా చెడు వ్యసనాలకు ఆకర్షితులవుతున్నారని అటువంటి పరిసరాలకు, స్నేహితులకు మీ పిల్లలను దూరంగా వుంచాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు. కావలి పట్టణంలో విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు ఆకర్షితులై చదువును నిర్లక్ష్యం చేయడమే కాకుండా అనారోగ్యపాలవుతున్నారన్నారు. పిల్లలను పాఠశాలకు పంపడమే కాకుండా వారు పాఠశాలకు వెళుతున్నారా లేదా ఏదైనా చెడు వ్యసనాలకు బానిసలవుతున్నారా అని చూసుకోవాల్సి న బాధ్యత తల్లిదండ్రులదేనన్నారు. కావలి పట్టణంలో పరిస్థితులు సరిగా లేనందున మీ పిల్లలపై ప్రత్యేక శ్రద్ద చూపి మంచి పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు. అనంతరం పాఠశాల యాజమాన్యం సిఐ శ్రీనివాసరావుకు మె మోంటో అందజేసి ఘనంగా సత్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకు న్నాయి. 10వ తరగతి పూర్తి చేసుకుంటున్న విద్యార్థుల కోసం భారీ కేక్ కట్ చేసి వారికి తినిపించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వెంకయ్యనాయడుని కలిసిన ఎమ్మెల్యే కోటంరెడ్డి



**వెంకటాచలం మార్చి 8 ప్రభాతవార్త** భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయడుతో నెల్లూరు రూరల్ శాసన సభ్యు లు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి శుక్రవారం వెంకటాచలంలో స్వర్ణభారత్ ట్రస్ట్‌లో బేటి అయ్యారు.పుష్ప గుచ్చాంతో శాలువతో సన్మానిం చా రు.ఇద్దరు కొంత సేపు రాజకీయ,జిల్లా అభివృద్ది కార్యక్రములు గు రించి చర్చించుకున్నారు.

## మహిళల అభ్యున్నతి టీడీపీతోనే



**నెల్లూరు మార్చి 8, ప్రభాతవార్త-వైద్యం** మహిళాభ్యున్నతి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం అవుతుందని, అందులో ఎలాంటి అతిశయోక్తి లేదని టీడీపీ మాజీమంత్రి పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి తెలిపారు. శుక్రవారం నగరంలోని 49వ డివిజనులో బాబుష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో రమాదేవి పాల్గొని, మహిళలతో కలిసి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కుటుంబం అభివృద్ధిలోకి రావాలన్నా, సమాజం అభివృద్ధి చెందాలన్నా దాని వెనుక ఖచ్చితంగా మహిళ ఉంటేనే సాధ్యపడుతుందన్నారు. అలాగే ప్రతి విజయం వెనుక తల్లి, భార్య, చెల్లి, కూతురుగా ఒక మహిళ ఉంటుందని తాను బలంగా నమ్ముతానని రమాదేవి అన్నారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రాగానే మహిళలకి ప్రత్యేక సంక్షేమ పథకాలను చంద్రబాబు అందించనున్నాడన్నారు. నారాయణని నగర ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆమె విజ్ఞప్తిచేశారు.

## చైర్‌పర్సన్ మోర్ల సుప్రజను సన్మానించిన కమీషనర్



**బుచ్చి మార్చి 8 ప్రభాతవార్త** అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బుచ్చిరెడ్డిపాలెంలోని మున్సిఫల్ కార్యాలయంలో చైర్‌పర్సన్‌మోర్ల సుప్రజాను కమీషనర్ రమణబాబు,కౌన్సిలర్లు శాలువా కప్పి పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. అలాగే మహిళా కౌన్సిలర్లందర్ని కమీషనర్ శాలువాలు కప్పి పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు.ఈ సందర్బంగా మెప్మా సిఇఒ నర్మద ప్రజాప్రతినిధులందరికి శాలు వాలు కప్పి పూలమాలలు వేసి సన్మానించారు. ఈసందర్బంగా కమీషనర్ రమణబాబు మాట్లాడుతు మహి ళాలు అన్ని రంగాలలో ముందున్నారని అన్నారు.స్త్రీలేకపోతే సృష్టిలేదని ఆయన అభివర్ణించారు.స్త్రీమూర్తిని ఎన్ని విధాలా ప్రశంసించినా తక్కువేనని అన్నారు.ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు,మున్సిపల్ సిబ్బంది పాల్గోన్నారు.

## మహిళలకు తగు ప్రాధాన్యత టీడీపీతోనే



**నెల్లూరు మార్చి 8, ప్రభాతవార్త-వైద్యం** మొదట నుంచి మహిళలకు పురుషులతో సమానంగా ఉండాలనే ఆలోచనతో, అన్ని రంగాల్లో మహిళలకు టీడీపీ తగు ప్రాధాన్యతను కల్పించిందని తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి పొంగూరు నారాయణ తెలిపాడు. శుక్రవారం నగరంలోని టీడీపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్‌తో కలిసి నారాయణ, మహిళా నేతలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా సందర్భంగా మహిళలందరికి శుభాకాంక్షలు తెలియచేశారు. గతంలో పరిశ్రమల్లో పనిచేసే మహిళలు అనేక ఇబ్బందులు పడేవారన్నారు. సమయం, సెక్యూరిటీ, వసతులు లేక అవస్థలు పడ్డారన్నాడు. ఈ సమస్యలన్నింటినీ 1910లో మహిళలంతా ఏకమై చేసిన ఉద్యమ ఫలితంగానే నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. ఏపీలో ఎన్టీఆర్, చంద్రబాబునాయుడులు మహిళలకి ఆస్థిలో సమాన హక్కుని కల్పించారని గుర్తుచేశాడు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్ ఘనత టీడీపీదేనన్నాడు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు 88లక్షల పొదుపు గ్రూపులను ఏర్పాటు చేయించి, వారి ఆర్థిక స్వాలంభనకు కృషి చేసింది కూడా టీడీపీయేనన్నాడు. అజీజ్ మాట్లాడుతూ నేడు మహిళలు అన్ని రంగాల్లో ముందుడడం సంతోషంకగా ఉందన్నాడు. కుటుంబ భారంతోపాటు, ఉద్యోగ బాధ్యతలను సమానంగా తీసుకుని రాగలిగే మహోన్నత వ్యక్తి మహిళ మాత్రమేనన్నాడు. చదువులో ఆడబిడ్డలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో మహిళలు రాజకీయాల్లోకి రావాల్సి న అవసరం ఏంతైనా ఉందని పిలుపునిచ్చాడు. టీడీపీ ప్రభుత్వంలో మహిళలను అన్ని విధాలా ఆదుకునేందుకు అవకాశాలు కల్పించామని చెప్పాడు. అనంతరం బీద రవిచంద్ర సతీమణి బీద జ్యోతి మాట్లాడుతూ రాజకీయాల్లోనే కాక, అన్ని రంగాల్లో మహిళలు ముందున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆలయాన్ని ప్రారంభించిన నారాయణ దంపతులు



**నెల్లూరు మార్చి 8, ప్రభాత వార్త-వైద్యం** నగరంలోని అవర పాలెంలో తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ ఆయన సతీమణి పొంగూరు రమాదేవిలు ఆలయాన్ని ప్రారంభించారు. శుక్రవారం నగరంలోని 49వ డివిజను పొరుకట్ట ప్రాంతంలోని అరవ పాళెంలో ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో నారాయణ, రమాదేవిలు పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ అరవపాళెంలో నిరుపేదల ప్రజలు ఎక్కువగా నివసిస్తున్నారని తెలిపాడు. ఈ ప్రాంతంలో మౌళిక వసతులు కల్పించాల్సి న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం దుర్మార్గమన్నాడు. నిరుపేదల జీవనోపాదులు మెరుగుపరిచేలా రానున్న టీడీపీ ప్రభుత్వంలో ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తానని, ఆర్థిక స్వాలంభన కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నాడు. ఈ డివిజను స్థానికులు విజ్ఞప్తి మేరకు రెండు ఆలయాలకు తన సొంత నిధులు అందించానన్నాడు. ఆలయ కమిటీ వారు వాటిని చక్కగా ఆలయాలు నిర్మాణం చేయడం అభినందనీయమన్నాడు. నగరంలోని సుమారు 50ఆలయాలకు తన సొంత నిధులను అందచేశానని, అవి వివిధ దశల్లో పనులు జరుగుతున్నాయని చెప్పాడు. ప్రజలందరకి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియచేశాడు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏ మొహం పెట్టుకుని ప్రతాప్‌రెడ్డి ఓట్లు అడుగుతారు !



కావలి, మార్చి 8 ప్రభాతవార్త అవినీతి, అరాచకాలు, దోపిడీలు చేస్తున్న కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఏ మొహం పెట్టుకుని ప్రజల్ని ఓటు అడుగుతారని టిడిపి, జనసేన ఉమ్మడి కావలి అసెంబ్లీ అభ్యర్ధి కావ్య కృష్ణారెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కావలి ముసునూరులోని టిడిపి కార్యాల యం లో శుక్రవారం రాత్రి జరిగిన టిడిపి, జనసేన ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. అరాచకాలకు, దోపిడీలకు కేరాఫ్ అడ్రస్సుగా నిలిచిన ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డికి ఇప్పటి వరకు మూడు సార్లు ఓటు వేశారని, అభివృద్దే లక్ష్యంగా పెట్టుకుని రాజకీయాల్లోకి వచ్చిన తనకు ఒక్కసారి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కావ్య ముకుళిత హస్తాలతో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కావలి ప్రాంతాన్ని ఎంతోమంది నేతలు పరిపాలించారని, ఇలాంటి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిని చూడలేదన్నారు. కావలి ఆస్తుల్ని దోచుకునే వ్యక్తి ఇక ఎమ్మెల్యే కాకూడదన్నారు. ఒక్కసారి కావలి నియోజకవర్గ ప్రజలు ఆలోచించాల్సి న తరుణం ఆసన్నమైందన్నారు. ఇక సమయం చాలదు కేవలం 30 రోజులు మాత్రమే వుందన్నారు. టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు నిద్రాహారాలకు స్వస్తి చెప్పి కావలి ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి అవినీతి, అరాచకాల, దోపిడీ బాగోతంపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే ఏమి అభివృద్ది చేశాడని, అలాంటి వ్యక్తికి మళ్లీ ఓటేస్తే మన ఆస్తులు కొల్లగొట్టడంతో పాటు రక్షణ వుందని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కావ్య కృష్ణారెడ్డి కోసం కాదని ఈ రాష్ట్ర అభివృద్ది కోసం నారా చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్‌లు చేస్తున్న త్యాగాలపైన అవగాహన కలిగించాలన్నారు. తాను రాజకీయాలకు కొత్తకాదన్నారు. వ్యాపార సామ్రాజ్యంలో విస్తరించి పైకి వచ్చానన్నారు. ఎక్కడా అవినీతికి పాల్పడలేదన్నారు. ఇక ప్రజా సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చానన్నారు. వ్యాపారాలు అక్కరలేదన్నారు. చనిపోయేంత వరకు ప్రజాసేవలోనే కొనసాగుతానన్నారు. టిడిపి కార్యకర్తలు, జనసేన కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బంది జరిగినా తనను బాధపెట్టినట్లేనన్నారు. కావలిని ఫ్యాక్షన్ ప్రాంతంగా తీర్చిదిద్దిన ప్రతాప్‌రెడ్డి ఓటమే ధ్యేయంగా పెట్టుకుని అందరం పనిచేయాలన్నారు. ఎక్కడ డబ్బులు వుంటే అక్కడ దండుకోవడమే ఈ ఎమ్మెల్యే లక్ష్యమన్నారు. కలుగోళమ్మ ఉత్సవాల పేరుతో చందాలు దండుకున్న వ్యక్తి ఈ ఎమ్మెల్యేనన్నారు. ముస్లింలు, క్రిస్టియన్లకు సంబంధించిన ఉత్సవాల్ని ఈ ఎమ్మెల్యే ఎందుకు చేయలేదని ఆయన ప్రశ్నించారు.

**కావ్య ఆశయం...కావలి పట్టణ అభివృద్ధి...** ఈ ఎన్నికలలో తనకు ఒక్క అవకాశం ఇచ్చి గెలిపిస్తే కావ్య ఆశయం, కావలి పట్టణ అభివృద్ది ఏమిటో చేసి చూపిస్తానన్నారు. పెద్దపవని ఫ్లైవోవర్ బ్రిడ్జి నిర్మాణం, అండర్ పాస్ నిర్మించి తక్షణ పరిష్కారం, వెంగళరావునగర్ వంద అడుగుల రోడ్డుతో ఫైరాఫీసు రోడ్డును కలుపుతూ ఆర్‌వోబి నిర్మాణం, ఉదయగిరి రోడ్డును కలుపుతూ ముసునూరు, మద్దూరుపాడుకు రింగ్ రోడ్డు నిర్మాణం చేపడతానన్నారు. తాగునీటి సమస్య లేకుండా శాశ్వత పరిష్కారం చేపడతానన్నారు. సంగం నుండి కావలికి డైరెక్ట్‌గా పైపు లైన్ వేసి ప్రతి ఇంటికి కొళాయి ద్వారా సురక్షిత నీటిని సరఫరా చేస్తామన్నారు. ముసునూరు మందాటి చెరువును మంచినీటి రిజర్వాయర్‌గా అభివృద్ది చేస్తామన్నారు.డ్రైనేజి వ్యవస్థను పూర్తి స్థాయిలో శాస్త్రీయ విధానంతో చేపడతానన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ భవనాలు నిర్మిస్తామన్నారు. ముస్లిం, క్రిస్టియన్ సోదరులకు కమ్యూనిటీ హాలు నిర్మాణాలు చేపడతామన్నారు. హిందూ స్మశాన వాటిక ఏర్పాటు చేస్తానన్నారు. అన్ని కులమతాల కోసం పార్థీవదేహ సంరక్షణ, వసతి కల్పిస్తామన్నారు. వేద పాఠశాల, ఉర్దూ పాఠశాల నిర్మాణం చేస్తామన్నారు.సకల వసతులతో టౌన్ హాలు నిర్మిస్తామన్నారు. ఇండోర్ స్టేడియం నిర్మిస్తామన్నారు. మద్దూరుపాడు టిడ్కో ఇళ్ల సముదాయంలో మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. విద్యార్థుల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని అన్ని వసతులతో అధునాతనంగా టెక్నికల్ ల్యాబ్ (లైబ్రరీ)ని ఏర్పాటు చేస్తానన్నారు. తాను గెలిస్తే కావలి నిజంగా కనకపట్నం అవుతుందన్నారు. ప్రతాప్‌రెడ్డి మళ్లీ గెలిస్తే కావలి రావణకాష్టం అవుతుందని కావ్య కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సమావేశంలో జనసేన కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు, టిడిపి నేతలు పమిడి రవికుమార్ చౌదరి, మొగలి కల్లయ్య,ఏగూరు చంద్రశేఖర్, ఆవుల రామకృష్ణ, ఉప్పుటూరి బాలగురుస్వామి, మాలేపాటి నాగేశ్వరరావు, జనసేన పార్టీ నేతలు రుషికేష్, పొబ్బాసాయి విఠల్, కార్తీక్‌శర్మ,వెంకటేష్, శరణ్, సుధీర్, పసుపులేటి వెంకయ్య, ఆలా శ్రీనాధ్, కొమరి చంటి తదితరులు మాట్లాడారు.

## శంభో.. శివ శంభో ..ఆలయానికి పోటెత్తిన భక్తులు



**కోవూరు, మార్చి 8 ప్రభాతవార్త** : కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ పార్వతి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాథం సుబ్బరామయ్య ఆధ్వర్యంలో రుద్రాభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వ హించారు. ఈ పర్వదినం సందర్భంగా ఆలయా న్ని విద్యుద్దీపాలతో అత్యంత వైభవంగా అలంకరించడమే కాకుండా ప్రత్యేకంగా పూలతో ఆకట్టుకునే విధంగా అలంకరించారు. ఈ సందర్భంగా స్వామివారికి రుద్రాక్షలు, 1600 రుద్రాక్షల పళ్లలో స్వామివారిని ప్రత్యే కంగా అభిషేకించారు.కోవూరు ఏఎంసీ చైర్మన్ రాధాకృష్ణారెడ్డి ఆలయంలో ప్రత్యేక అభిషేక పూజలను చేప ట్టారు అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు ఒక్కొక్క రుద్రాక్షను ఆలయ ప్రధాన అర్చకులు అందజేశారు.. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బి. సురేష్, ధర్మకర్తల మండలి సభ్యులు మోహన్, హనుమారెడ్డి , రుత్వికులు సుబ్బయ్య స్వామి, మురళీస్వామి, వంశీ స్వామి, శేఖర్‌స్వామి, సుబ్బారావుస్వామి, తదితరులు ఉన్నారు.

## బుగ్గేశ్వర స్వామి ఆలయంలో మెట్టుకూరి,చెన్ను పూజలు



**రాపూరు, మార్చి8ప్రభాతవార్త** రాపూరు మండలంలోని ప్రముఖ శైవక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ బుగ్గేశ్వర స్వామి వారి ఆలయంలోశుక్రవారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకోని జిల్లా సెంట్రల్ బ్యాంకు మాజీ ఛైర్మన్ మెట్టుకూరి ధనుంజయరెడ్డి,సంపూర్ణమ్మ దంపతులు,పెంచలకోన దేవస్థానం మాజీ ఛైర్మన్ చెన్ను తిరిపాల్ రెడ్డి,అనిత దంపతులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఇందులో బాగంగా ఉదయం స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన శివలింగానికి పాలు,పెరుగు, నెయ్యి,తేనే,పంచదార,పసుపు,కుంకుమ,చందనం,పలు రకాలైన పండ్ల రసాలు, పలు రకాలైన సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేకంగా అభిషేకం నిర్వహించారు.తదుపరి ప్రత్యేక హోమాలను వేదపండితులు,వేదమంత్రోచ్ఛరణల మద్య నిర్వహించారు. అనంతరం మహాపూర్ణాహుతిని హోమగుండంలో సమర్పించారు.ఈ సందర్బంగా పెద్ద ఎత్తున స్వామి వారి దర్శనానికి విచ్చేచిన మహిళలు సామూహిక కుంకుమార్చన పూజలుచేశారు. మధ్యాహ్నం పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అకిలివలస గ్రామ సర్పంచ్ చెన్ను పెంచల రెడ్డి,ఆలయ నిర్వహకులు,పెద్ద ఎత్తున భక్తులు పాల్గోన్నారు.

## బుచ్చి శివాలయంలో కాకర్ల సురేష్ పూజలు





బుచ్చి మార్చి 8 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం శివాలయంలో ఉదయగిరి నియోజకవర్గం టిడిపి అభ్యర్ధి కాకర్ల సురేష్ శివరాత్రి పర్వదినం పురస్కరించుకొని పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు పణిస్వామి,సురేష్ స్వామి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి ప్రసాదాలు అందజేశారు.కాకర్ల సురేష్ బుచ్చిరెడ్డిపాళెంలోని డిఎల్ఎన్ఆర్ హైస్కూల్‌లో ఇంటర్ మీడియట్ చదివి వున్నారు. ఈ సందర్బంగా ఆయనతో కలిసి చదువుకున్న స్నేహితులతో ఆయన కొద్ది సేపు ముచ్చటించారు. బుచ్చిరెడ్డిపాళెంతో తనకు ఎంతో అనుబంధం ఉందని అన్నారు. అనంతరం తెలుగుదేశం నాయకులు దొడ్ల కోదండరామిరెడ్డి సురేష్‌ను కలిసి అభినందించారు. ఉదయగిరి నియోజకవర్గంలో సురేష్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అద్భుతమని అన్నారు.సురేష్‌కి ప్రజల ఆశీస్సులు ఉంటాయని చెప్పారు. మంచి తనానికి నిర్వచనం సురేష్ అని ప్రశంసించారు. ఈకార్యక్రమంలో కె.వి ప్రసాద్, మంచాల కొదండరామయ్య,రమేష్, తదితరులున్నారు.

## పారిశుద్ధ్య కార్మికులు దేవతామూర్తులు..ఎంపీ ఆదాల



**నెల్లూరు మార్చి 8, ప్రభాతవార్త-వైద్యం** రేయనక పగలనక కష్టపడుతూ పరిశుభ్రతను అందిస్తున్న పారిశుద్ధ్య మహిళా కార్మికులు దేవతామూర్తులని నెల్లూరు ఎంపీ, రూరల్ నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ ఆదాల ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. అంతర్జాతయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం దర్గామిట్టలోని జీజీహెచ్ ఆవరణలో వేడుకని నిర్వహించారు. ఈ వేడుక ఆసుపత్రి కమిటీ కోఆర్డినేటర్ కాకుటూరి లక్ష్మీసునంద జరిగాయి. ఈ సందర్భంగా పలువురు మహిళలను సన్మానించారు. ఎంపీ ఆదాల చేతులమీదుగా మహిళా పారిశుద్ధ్య కార్మికులు 150మంది వరకు ఉచితంగా చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివన్నారు. కరోనా సమయంలో సొంత వారు సైతం దూరంగా ఉన్నప్పుడు మహిళా పారిశుద్ధ్య కార్మికులు రోగులకు అండగా ఉన్నారన్నారు. అలాంటి సేవ చేస్తున్న మహిళలందరికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళలైన మేయర్ స్రవంతిని, వైసీపీ జిల్లా మహిళాధ్యక్షురాలు మొయిళ్ళ గౌరిని, స్థానిక కార్పొరేటర్‌ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి,ఆసుపత్రి కోఆర్డినేటర్ లక్ష్మీసునంద, వైసీపీ నాయకులు సన్నపురెడ్డి పెంచలరెడ్డి, మదన్‌మోహన్‌రెడ్డి, కోటేశ్వరరావు, సుధాకర్‌రెడ్డి, ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ మస్తాన్‌బాషా, డాక్టర్ గంగాధర్, డాక్టర్ కళారాణిలు పాల్గొన్నారు.

## మహిళలు తలచుకుంటే సాధించలేనిది ఎమి లేదు






**కోవూరు, మార్చి8ప్రభాతవార్త** కోవూరులోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో శుక్ర వారం అంతర్జాతియ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకోని ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ విజేత మాట్లాడుతూమహిళలు తలచుకుంటే సాధించలేనిది ఏది లేదన్నారు. ప్రస్తుతం మహిళలు అన్ని రంగాలలో ముందుగు సాగుతున్నారన్నారు. రాజకీయ,క్రీడా,సేవా శాస్త్ర,సాంకేతక రంగాలలో మహిళలు ముందుంజలో వున్నారన్నారు. డాక్టర్ వెంకటాచలపతిగౌడ్ మాట్లాడుతూ మహిళా శక్తి ముందు ఎవరూ సాటి రారన్నారు. ప్రస్తుతం అన్ని రంగాలలో మహిళా శక్తి ముందంజలో వుందన్నారు.పెద్ది ప్రభావతి ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఈ అంతర్జాతియ మహిళా దినోత్సవాన్నిపురస్కరించుకోని ఆటల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేయడం ఇతరులకు స్పూర్తిదాయకమనిసీనియర్ పార్మసిస్ట్ నరసింహులు తెలిపారు. గతంలో కూడా ఈ ట్రస్ట్ నిర్వాహకులు అనేక సామాజిక కార్యక్రమాలనునిర్వహించారన్నారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ చేసి,కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు డాక్టర్ జ్యోతి ప్రభ,డాక్టర్ సలావుద్దీన్,డాక్టర్ వంశికృష్ణ, స్టాప్ నర్స్ ప్రసూన్న లత పలు సూచనలు చేశారు.